## పేదవాళ్ళ కోపం పేదవాళ్ళకు చేటు! పెద్దవాళ్ళ కోపమూ పేదవాళ్ళకు చేటు!

పొద్దు పొడిసింది.

బోగి దమటకాడ ఉన్నోళ్లంతా ఒక్కొక్కలే కదల్తున్నారు ఇల్లకి. కొందరు మాత్తరం సలికోసం కాకపోయినా అచ్చెమ్మ తిట్ల దండకం ఆలకించాలని ఇంకా అక్కడే కూకున్నారు.

అచ్చెమ్మ కళ్ళు పొద్దుకన్నా పొద్దుతూరక ముందేసిన బోగి దమట కన్న ఎర్రగున్నాయి. "యా దిక్కుమాల్న గులాము, యా సమాదిగాడట్టకెల్లిండో- రెండోరాల నా కట్టం యా మొట్టిగాడు ఎత్తికెళ్ళిండో ఆడి బుర్ర పేలిపోతే, ఆడిల్లు ఇంకిపోతే...."

పెనం రొప్పుకోడానికి మర్రెండు పెనాలు ముక్కు సీది తుడుసుకోడానికి పల్లకుండది. అచ్చెమ్మ తిట్టుల్ల నచ్చరాలెన్ని ఉంటాయో అన్ని సుట్లు సేతులు తిప్పతాదది. అది నోరిప్పితే ఆ ఊరోలకి అదో సంబడం!

పొద్దు బారడెక్కింది.

"రాములోరిసే జచ్చిన రావనుడా
కాలిపో-
సీతమ్మను పెరబట్టిన రాచ్చసుడా
మాడిపో"-

పెక్కబజన పదాలు పాడుతూ పిల్లలంతా సేరారు దమట కాడికి. పండగ కొత్త సెడ్డీలు, జుబ్బాలు తొడుక్కున్న పిలలు లేనోల్ల ఏపు గరవంగా సూత్తన్నారు. ఎవుల బట్టలు ఆలకి బావున్నా యెదుటోల్లవి సూసినపుడు మాత్తరం అవే బాగున్నాయనుకుంతన్నారు. బాగున్నబట్టలోల్లంతా ఒక జట్టు. బాగులేవని తేలిపోయిన వోల్లంతా మరో జట్టుగా మళీసీలిపోయినారు.

"మామి డాకులూ ... సిద్దేవా,
మంచిగందమూ.... మాదేవా!"

సనిపోయిన పెద్దోలను పొగడ్డానికి శిద్దేసోలు గంటలూపుకుంతూ ఇల్లిల్లు తిరగతన్నారు- వళ్ళంతా నామాలతో. ఆళ్ళు పొగిడి, గంటలూపితే సచ్చినోల్లు సరాసరి సొర్గం సేరుతారంట!

అరిసీ అరిసీ అచ్చెమ్మ అలిసిపోనాది. పిడుగు నాగున్న దానరుపు పిచ్చుక కూతనాగయిపోనాది. బోగి దమట ఏడి తగ్గతన్నా దాని గుండె ఏడి మాత్తరం ఇంత రవ్వయినా తగ్గనేదు.

బోగిమంటకాడ వగస్తన్న అచ్చెమ్మను వల్లకోమనడానికి ఇరుగమ్మలు.




పొరుగవ్వలు ముందుకు రానేదు. ఆ సుర్రుతోటి అది ఎవులమీద ఎగిరి వడద్దో అని ఆల్ల బితుకు. ఎనగైతేం, సివరికి తెగించి ముందు కొచ్చింది మాలచ్చిమ్మ. మాలచ్చిమ్మ పెనివిటీ. అచ్చెమ్మ ఆడబొట్టి కొడుకూ సొయానా బావమరుదులు. ఆ సుటరికంతోటే ఇంత అర్లు, మరింత మందలింపు జత సేసి అన్నాదది.

"జడ్డత్తా - నీ వెంతేడిస్తే గనకవి తిరిగొస్తాయా? పొద్దునెత్తిమీద కొచ్చింది. పొయ్యి నగ్గెయ్యనేదు. పాపమా సీతిగాడు పకాలిదప్పయినా తాగినాడో, నేదో...."

సీతిగాడూసు కదలగానే అచ్చెమ్మ మంతరమేసిన నాగుపామయింది. పిడకల సంగడినుండి దాని మనుసు పిలడిమీగకు మల్లింది.

సివరగా వూపిరంతా బిగబట్టి "దొంగ పేలిపోటోడు, ఆడి కసిరమ్మ మింగ-" మొట్టి కాయ యిరిసి కదిలింది.

"శానశాన, ఇంక వదత్తా... హహ మ సచ్చిన పొద్దయిన ఇంత ఏడిసినావా.... సూడు సూడు.... ఆ మొకమూ, జుత్తూ.... నీవాలకం సూత్తే ఎవులన్నా పిచ్చాదాయి అంతారు. వగ వద మనకేటి తక్కువోన్. సుక్క పొడకముందు నాల్రోజులు నెగిసి తిరిగితె పది కావుల్లు పేడ పోగెడతాం. ఆఁ" మాలచ్చిమ్మ సీమనూరని సందులోనుంచి పిటి పుల్ని దూరిసేగలదు ఆ లౌక్కింతోటె అత్తవరస అచ్చెమ్మను గుడిసేపు కదిల్సింది.

అచ్చెమ్మ తాడు తెగిపోయి ఈ ఇటికి పున్నానికి మూడేల్లవ సంది. దాని మొగుడు సిరమడ కటకాం కర్రల మిలులో పని సేత్తానే కాటి కర్రలమీగ కెక్కిపోనాడు. రంపం కోసీగాన సచ్చినాడుగదాని మిల్లు సావుకారు ఎయ్యరూపాయలిస్తే కర్ణం కాంతయ్య, కార్జి బంగారయ్య కప్పులని, కటింగులని సెప్పి ఆరిరవై మాత్తరం అచ్చెమ్మ సేతెట్టినారు. ఆరెన్నెల్లకొక దపా వస్తూ మూడొంగలు సేతఎట్టి, తనకు కోకలు, పిల్లలకు కజ్జిము తెచ్చిచ్చే మొగుడు పోయింత రావ అచ్చెమ్మ సగమయిపోనాది. కులంవొప్పు

# భోగి పిడకలు

### మార్పు గోపి



కున్నా మారుమనువాడనేదు. ఏడేళ్ళ సీతి గాడు, నాలుగేళ్ళ సిన్న రెండు కళ్ళను కొని బతుకు లాగతంది. పిండి రుబ్బి. పిడకలు సేసి పిల్లల్ను పెంచింది. దేముడు అచ్చెమ్మ నాటోల్లకెలగా పాయవద్దు!

ఏడాదికిందటే ఒకకన్నయినపిన్ని ఆలయ్యకి దగ్గర తెలిపోయింది-అ మోత్తరు బోకి. అప్పుడునుండీ అచ్చెమ్మ సీతిగాడ్ని కళ్ళలో యెట్టుకొని పెంచతంది. అది కాలుకి ముల్లుగుస్తే దాని గుండెలో బాకు దిగినట్టు బాదపడేది.

పొద్దు వాలార తన్నాది.

అయినా సీతిగాడి అయిపు లేదు. అచ్చెమ్మ మనసు మనసులో లేదు పిడకలసంగతి మరిచిపోనాది. పెందిల్నుండీ కొడుకు కనబడకపోడం అపుడు గురు తొచ్చి బయమేసింది. ఆ తొందర్లో వార్చిన అన్నం కావనాగ వండిన పొత్తి కట్టలు వచ్చి రొట్టెనాగ

## వర్ధమాన క్రీడాకారులు



# కుమారి టి. సూర్యకళ

క్రీడారంగంలో విజయాలకై నిరంతర కృషి. దీక్ష కావాలి. చదరంగం ఆటలో యివి అతి ముఖ్యం. 1980 నవంబరులో విజయవాడలో నిర్వహించబడిన మహిళల రాష్ట్ర చదరంగం ఛాంపియన్ షిప్‌లో గెలుపు సాధించిన కుమారి టి. సూర్యకళ. అది తాను రాష్ట్ర స్థాయి పోటీలో విజయం కొరకై ఎంతో ఆసక్తి, పట్టుదలతో చేసిన కృషి ఫలితం అంటారు.

వెల్లూరు దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ మహిళా కళాశాలలో కామర్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్న కుమారి టి. సూర్యకళ వయసు 26 సంవత్సరాలు. ఏలూరులో హైస్కూలు, గుడివాడలో కాలేజి విద్యాభ్యాసం పూర్తిచేసి గుంటూరు పి. జి. సెంటర్‌లో 1978 లో ఎమ్. కాం. డిగ్రీ పొందారు. హై స్కూల్ విద్యార్థినిగా ఉండగా చదరంగం, ఆ తర్వాత టేబుల్ టెన్నిస్ ఆటలలో కృషి చేశారు.

1975 లో గుంటూరు పి. జి. సెంటర్ విద్యార్థినిగా మహిళల చదరంగం ఛాంపియన్ షిప్ గెల్చారు. 1980 జనవరిలో తిరుపతిలో జరిగిన సుజాత అండ్ సుజాత స్మారక మహిళల చదరంగం పోటీలలో పాల్గొని విజయంతోపాటు అందరి ప్రశంసలు పొందారు. నవంబరులో విజయవాడలో జరిగిన రాష్ట్ర మహిళల చదరంగం ఛాంపియన్ షిప్ గెల్చి 1981 జనవరిలో ఢిల్లీలో జరిగే జాతీయ మహిళల చదరంగం పోటీలలో తెలుగువారి ప్రతినిధిగా పాల్గొనే అర్హత పొందారు.

ఈమె టేబుల్ టెన్నిస్ ఆటలోకూడా విజయాలు సాధించారు. 1975 లో తెనాలిలో జరిగిన అంతర్ కళాశాల మహిళల టేబుల్ టెన్నిస్ పోటీలలో గెలుపొందారు. నెల్లూరులో 1980 మార్చిలో జరిగిన స్థానిక జిల్లా మహిళల టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకొన్నారు. ఢిల్లీ జాతీయ చదరంగం పోటీలలో రాష్ట్రానికి స్థానం సంపాదించాలని విశ్వ చదరంగ రంగంలో భారతీయ ప్రతినిధిగా పాల్గొనవలెనని ఈమె ఆశయం.

—ముకరమ్

---

తయారైనాయి. బొక్కలు ఇప్పిన ఏలకే గిన్న దగ్గరెట్టుకొని కూకునే కొడుకు బొక్కలు ఇల్లికొచ్చిన ఏల అయినా తిండి నేకండా ఎక్కడున్నాడో అని అది బెంబేలైపోనాది.

"అనవాడ ఇరకత్తీ. మా బుడ్డోడుగాని కనిపించినాడా?" బొంగురు గొంతుతో అడిగింది. పెందిలముండీ ఏపిట కేకలకి దాని గొంతుమాట కప్ప బెకబెక నాగయిపోనాది.

"నేదువా....నాను పొద్దుతోటే సట్న మెల్లి ఇపుడొస్తున్నాను. మామగోడికటు పండగ పక్కులు తీనాలని మనుసయిపోనాది. ఇల్లయినా కదల్దు—అవునుగాని బెల్లానికీ రేటుమిటమ్మ అడ్డ ఐదు పావలున్నదనరాకి, ఇపుడు...." ఎంకమ్మ సోది పూరితవకముందె ఇలకాలనుండి దాని మొగుడు సకిలించాడు. పక్కలు గురుతు పేత్తూ. ఎంకమ్మ మాటలు దాని మొగుడి సకిలింపులు ఇనిపించుకోకండా, అడావుడిగా అచ్చెమ్మ తూరుపు ఈదిఏపు బయలుదేరింది. పొద్దు పడమటి కొండల మీద ఎర్రబారతన్నాది. అచ్చెమ్మ ఒల్లంతా బయం. బాద పందికొక్కుల్నాగ దొలిసేత్తన్నాయి "కొంపతీసి అడికి ఏటవనేదుగదా...." దాని ఆలోసెన మరి గడికి అలజడినాగ మారింది. ఎర్రెక్కిన సేవనాగ ఈదులన్నీ తిరిగింది. బురద గుమ్మిలు సూసింది. బూతాల మర్రిసెట్టు దగ్గరెతికింది. దాని కల్లంట నీలు తిరగతన్నయి. సందె సీకట్లు కమ్మేయి. గొపోల్లి దర్పం నాటి పొగమంచు ఊరు కప్పేత్తంది. "పోనీ పొగులాట పిలిమికి పట్టన మెల్లుంతాడా? కా- సీతిగాడు సిలిమి కేటి- సింతకాయలు ఏరడానికైన తనకి సెప్పకంట ఎల్లడు" గుడిసేపు అసగా కదిలింది అచ్చెమ్మ దాని ఆస అరసెవమైనా నిత్నేదు. గుడిసెలో సీకటి తప్ప సీతిగాడు లేడు.


అచ్చెమ్మ బోరుమని ఏడబోతంది- అంతలో గాలివోన వచ్చింది.

నాయుడోరి పనోడు దొప్పడు ఎద్దునాగ రంకి వేసుకుంతూ వచ్చినాడంతే గాలివోన వచ్చినట్టే ఆ వూరోల్లకి; నాయుడోరి పడకైతే వుప్పెనే!!

"అనోతే అచ్చీ...సీతుగాని బుర్ర తిరగతండేటి నేకపోతే పెళేకారం జాస్తయిందా? ఎవులనుకున్నావే.... వీనాటోల్లవి పప్ప మందివి అణాపరక్కి కొనీసి. అదోరం సంతలమేమ్మగల్దే. ఆ దొడ్డోడివి. దరమపెబువుని నానా మాటలంతేవేనీకు...."

ఏపకాయ పదునెక్కిన దొప్పడి అంకుర్లు అచ్చెమ్మ కర్దమవలేదు. పేరునాగే ఆడివి దొప్ప సెవులు. అయితేం. బెమ్మరెముడు. ఆడికాల బిగత తప్ప ఇంకెవులు సెప్పినా ఇనబడదు. నాయుడోరి దంత పెద్ద గలం! ఏటి జరిగింది గందా అంటూ సైగ సేపింది.

"నానేటి సెప్తాను- ఆ దొరబాబే సెప్తాడు సెప్పుతోటి కొట్టి మరీ సెప్తాడు పద...." ఈడ్చుకుంటూ లాక్కెళ్ళినాడు అచ్చెమ్మను పెద్దపులి ముందున్న ఆడ మేకనాగ



అచ్చెమ్మ నాయుడెదుట నిలబడింది. దాని కళ్లనిండా సొప్పునాటి నీరు. "నాకెరికనేదు బాబో.... సినబాబు తీసినట్టు ఎరికైతే. ముట్టి పిడకలకోస మంతంత మాటలంతా నేట..."

అచ్చమ్మ సెమాపన అరసగమైనా కాక ముందే తెంపెసిండు నాయుడు "బతకాలని వుంతె కసింత బూమిమొకంసూసినడు"-పొగాకు సుట్ట సుట్ట యెలిగించుకున్నాడు.

"పొమ్మనోర్ అత్తలకి-యిలాటి నంజముంశల్ని ఈదిలెట్టి బాదల...."

ఆయనోరి మాటలు రొయ్యమీసాలు తోలుబొమ్మల్నాగ లగుశాయి. బుగత మాట జవదాటని దొప్పడు అచ్చెమ్మను రెక్కపట్టిలాగ బోయినాడు "సెమించు బాబో" అని కాలమీగ పడింది అచ్చెమ్మ. కోక తడిసేంత కల్లనీరు కారిసింది

"ఊ. ఎల్లోస్.... ఆనాటి పెడసరమైతే ఊరిలుండనేవు—"

సెమించి పొమ్మన్నాడు దర్మపెబువు. ఊరంతా సిమ్మసీకటి కప్పేసింది మేగంల సుక్కలు. అచ్చెమ్మ దుక్కం కల్లనాగ మసమసగ్గ ఉన్నాయి.

దీపంలేని గుడిసి సేరిన అచ్చెమ్మకు మూల ఎక్కిల్లు ఇనిపించినె. అది సీతిగాకిగొంతే అది సీతిగాడి.... అచ్చెమ్మ దుక్కమంతా ఎగిరిపోనాది. దాని బాదంతా మాయమైపోనాది. ఆతరంగా ఇలంజీ బుడ్డీ ఎలిగించింది. ఆ ఎలుగులో కొడుకును కల్లార సూడబోయింది.

"అమ్మ్ఆ.... అమ....ఆ...." కప్పు ఊబకనాగ ఏడస్తన్న సీతిగాడిని సూపి అదిరిపోనాది. ఆకునాగ వణికిపోనాది. బుడ్డీ దగ్గిరెట్టి సూసింది. ఒళ్ళంతా దొనా బాము కట్టుల్లాంటి దెబ్బల శారలు. ఎర్రగా కమిలిన కలు. "ఓరి నా జిడ్డి కొడుకో" బోరున ఏడిసింది అచ్చెమ్మ. దాని కేకకి బూదేవత అదిరిపోనాది. మేగం మొంగయిపోనాది. "ఓరయ్య ఇనేం దెబ్బల్రా. ఆల సేతులు పడిపోను. ఎవులు కొటినార్రా...." పండుగంతా ఏడుపుతోనె గడిపిన అది ఆ సెనం ఎర్రిబేపినాగ ఉన్నది.

"మరేమో మన కొట్టమీగ పి... ప్పిడకలు నాయుడోరి సినబాబు. ఆల వనోడు దొప్పడిసేత తియ్యిస్తుంతె అడ్డినానని.... ఆళ్లు వుక్కురోసంతో నాకు కల్లం గుడ్డిల కట్టేసి"-అడి మాటలు యెక్కిల్లు మింగేశాయి

"గోడదెబ్బ సెంప దెబ్బ
మట్టి మడుసులకే...."

ఈది సివర పండగ పూట ఉసారుగా నడుస్తున్న బోనేల పాట పదం అచ్చమ్మ సెవులకి ఇనిపించనేదు.




వచ్చే సంక్రాంతికి మీకు నచ్చే-మీరు మెచ్చే కానుక !

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

**23-1-81 సంక్రాంతి ప్రత్యేక సంచికగా**

ఎక్కువ పేజీలతో - 'బాలి' ముఖ చిత్రంతో సంక్రాంతి కథల పోటీలో రు. 3000/- బహుమతులు పొందిన ఉత్తమ కథలతో, శ్రీ బాపు బొమ్మలతో, సంక్రాంతి కార్టూన్లు ఇతర విశేషాలతో నయనాకర్షకంగా రూపొందించి మీకు పండుగ కానుకగా సమర్పిస్తున్నాం.

—ఎడిటర్

ఇంటిల్లిపాదినీ ఆనందపరిచే ప్రత్యేక సంచిక, రూపాయిన్నర

మీ కాపీకై స్థానిక ఏజెంటును అడగండి